

బచ్చన్నపేట : లక్డారంలో రోడ్డు క్లీన్ చేస్తున్న డోజర్



ఆలీంపూర్‌లో చెరువు గట్టు వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు

# పల్లెల్లో పారిశుధ్య పనులు ముమ్మరం

- బతుకమ్మ, దసరా కోసం ఏర్పాట్లు
- పనులు చేయిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

బచ్చన్నపేట, అక్టోబర్ 19 : మండలంలోని అన్ని గ్రామాల్లో బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా గ్రామాల్లో పారిశుధ్య పనులు ముమ్మరం చేశారు. ప్రతి గ్రామంలో రోడ్లు ఊడ్వడం, మోరీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, పిచ్చి మొక్కలను ఏరిపారేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి పనుల్లో జీపీ సిబ్బంది నిమగ్నమయ్యారు. ఎంపీడీవో రఘురామకృష్ణ ఆదేశాల మేరకు కార్యదర్శులు దగ్గరుండి పనులు చేయిస్తున్నారు. పెద్దగా పెరిగిన పిచ్చి మొక్కలను డోజర్‌తో క్లీనింగ్ చేయిస్తున్నారు. బొడ్రాయి, గడిబురుజులు, జమ్మి చెట్లు నాటే పాఠశాలల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈసారి కొత్తగా గ్రామాల్లోని చెరువు గట్ల, మత్తడి వద్ద హైమాస్ట్ లైటింగ్ సౌకర్యం కల్పించారు. బతుకమ్మ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్, కార్యదర్శులు, కారోబార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు లబ్ధి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 19 : సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందని బీఆర్ఎస్ నాయకుడు డీ యాదగిరిరావు అన్నారు. గురువారం పట్టణ శివారు బేతోలులో బీఆర్ఎస్ బూత్ స్థాయి కమిటీతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బీసీ, మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు భూక్యా రాంజీ నాయక్, షేక్ యూసుఫ్, ఖాదర్ బాబా, సంతోష్, వేణు, ఇమ్రాన్, మధుకర్, జావెద్, వెంకన్న, సీతారాం, పాషా తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మిక సంఘం వారోత్సవం

దంతాలపల్లి, అక్టోబర్ 19 : గీత కార్మిక సంఘం వారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గీత కార్మిక సంఘం 66వ వారోత్సవం సందర్భంగా మండలంలోని కుమ్మరికుంట్ల, దాట్ల, దంతాలపల్లి, బీరిశెట్టిగూడెం, ఆగపేట, దొనకొండ గ్రామాలతో పాటు గ్రామాల్లో సంఘం జెండాను ఆ సంఘం అధ్యక్షుడు ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారుపోతుల రాములు, గంధసిరి రాములు, కే లింగయ్య, తండా రాములు, వెంకన్న, సుధాకర్, వెంకన్న, మల్లేశం, మల్సూర్, అంతయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.



కుమ్మరికుంట్లలో జెండా అవిష్కరిస్తున్న గీత కార్మికులు



రక్త నమూనాలు సేకరిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

## బోదకాలు బాధితుల రక్త నమూనాల సేకరణ

లింగాలఘనపురం, అక్టోబర్ 19 : బోదకాలు వ్యాధిరహిత సమాజం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఈ క్రమంలో మండల కేంద్రంలోని పీహెచ్‌సీ వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు గురువారం బోదకాలు వ్యాధి బాధితుల రక్త నమూనాల సేకరించారు. బోధకాలు వ్యాధి నిర్ధారణకు రాత్రి వేళల్లోనే రక్త నమూనాలు సేకరించాలని వైద్య సిబ్బంది తెలిపారు. వైద్య సిబ్బంది శివాజీ, శ్రీనివాస్, శ్యాంసుందర్, స్వరూప, ఆశ కార్యకర్తలు పద్మ, లింగాల వరలక్ష్మి, సుగుణ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## నడవలేనివారి కోసం పోస్టల్ బ్యాలెట్లు

నర్సింహులపేట, అక్టోబర్ 19 : ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు నడవలేని వారి కోసం పోస్టల్ బ్యాలెట్లు అందించనున్నట్లు మండల ఎన్నికల సెక్టోరియల్ అధికారి రాజేందర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బూత్ లేవల్ అధికారుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 214 మంది పోలింగ్ కేంద్రాలకు నడవలేనివారిని గుర్తించినట్లు తెలిపారు. పోలింగ్ ముందు రోజు జిల్లా ఎన్నికల అధికారి అదేశాల మేరకు ఎన్నికల సిబ్బంది వచ్చి పోస్టల్ బ్యాలెటుపై ఓటు వేయించుకుని వెళ్లనున్నట్లు తెలిపారు. తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో భారతి, ఎన్నికల సెక్టోరియల్ అధికారులు రాజ్‌కుమార్, వంశీ, హన్మంతు, రాజేశ్, ఆర్‌ఐ సైదులు, బీఎల్‌వోలు ఉన్నారు.

# పండుగల వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

డీఎస్పీ వెంటేశ్వరబాబు

తొర్రూరు, అక్టోబర్ 19 : ప్రశాంత వాతావరణంలో బతుకమ్మ, దసరా పండుగతో పాటు ఎన్నికలయ్యేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వర బాబు సూచించారు. మండలంలోని గుర్తూరు గ్రామంలో గురువారం సీఐ వై సత్యనారాయణ, ఎస్సై జగదీశ్‌తో కలిసి గ్రామ ప్రజలతో నిర్వహించిన ఎన్నికల అవగాహన సమావేశంలో మాట్లాడారు. అన్ని పార్టీల వారు సమన్వయంతో వ్యవహరించాలని, ఎక్కడ కూడా ఎదుటి పార్టీల వారిని రెచ్చగొట్టేలా సోషల్ మీడియా వేదికగా పోస్టింగ్‌లు పెట్టినా, అనవసర వ్యాఖలు చేసినా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల కమిషన్ విధించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, అక్రమంగా మద్యం అమ్మకాలు చేపట్టినా, నిల్వలు చేసినా, ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టేలా గొడవలకు దిగినా ఎవరిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. బతుకమ్మ, దసరా పండులను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.



గుర్తూరు గ్రామస్తులకు సూచనలిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వరబాబు

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### పశు గణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ అధికారి రఘుబాబు

జనగామ రూరల్, అక్టోబర్19: పశువుల వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ అధికారి డా. రఘుబాబు, మండల పశువైద్యుడు శ్రీకాంత్ తెలిపారు. గురువారం మండలంలోని ఎల్లంల గ్రామంలో పాడి పశువులకు ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారూ మాట్లాడుతూ పశువులు డెలివరీ అయిన తర్వాత మూడు నెలలకు మళ్లీ చూడు నిలిచేలా చూసుకోవాలన్నారు. మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులు వేయించాలన్నారు. ఈ శిబిరంలో 62 పశువులకు గర్భకోశ వ్యాధి గుర్తించి చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ అధ్యక్షుడు సోమిరెడ్డి, సంస్థ డైరెక్టర్లు సీహెచ్ ఉపేందర్ రెడ్డి, జే జనార్దన్‌రెడ్డి, సూపర్‌వైజర్ జైపాల్‌రెడ్డి, ఎల్‌వో నరేందర్, సిబ్బంది నజీర్, గోపాలమిత్రలు ఎం హరిబాబు, సీహెచ్ నాగరాజు, బీ హరిబాబు, పాల కేంద్రం కార్యదర్శి మధు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుమారీ బాలపూజ

జనగామ చౌరస్తా, అక్టోబర్ 19 : జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ (మూలబావి) పోచమ్మ దేవాలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారికి కుమారీ బాలపూజ నిర్వహించారు. ప్రత్యేక అలంకరణ, అష్టోత్తర శతనామార్చన చేశారు. అనంతరం తొమ్మిది మంది బాలికలను అలంకరించి పాద ప్రక్షాలన, గంధ, పుష్ప, తాంబూలాల సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి మోహనకృష్ణ భార్గవ, సాయితేజ భార్గవ, జక్కా నర్సిరెడ్డి, ఉపేందర్, జ్యోతిరెడ్డి, ప్రమీల, లక్ష్మి, ఇందిర, దీప్తి, స్వాతి, కవిత, దేవేంద్ర, తులసి, సంగీత, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

బచ్చన్నపేట, అక్టోబర్ 19 : మండలంలోని పోచన్నపేటలో బీజేపీ కార్యకర్త బోడ సతీష్ మృతి చెందాడు. గురువారం సతీష్ మృతదేహంపై ఆ పార్టీ నేతలు బేజాడి బీరప్ప, సద్ది సోమిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బీరప్ప రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు. పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు.

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

కొత్తగూడ, అక్టోబర్ 19: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఓడీసీఎంఎస్ వైస్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎంచగూడెం గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు నరేశ్, రాజు, వీ కొమురయ్య, పీ ప్రభాకర్, రాములు, శంకర్, ఎడమ అనిల్ పార్టీలో చేరారు. వారికి ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. గ్రామానికి సీనియర్ నాయకులు బండి కుమరా, సర్పంచ్ పుల్సం నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు జున్ను అశోక్, ఎంపీటీసీ లింగన్న, బీసీసెల్ మండలాధ్యక్షుడు యాకయ్య, మండల నాయకులు రంజిత్, ఆర్ అనిల్‌రెడ్డి, సతీశ్, రాజు, కుమార్, కుమార్, రాజు, రవీందర్, ఐల్లయ్య పాల్గొన్నారు.

## పత్తి రైతులు మద్దతు ధర పొందాలి

### జేడీఎం మల్లేశం • కొనుగోళ్లపై అధికారులకు శిక్షణ

కేసముద్రం, అక్టోబర్ 19 : రైతులు తేమ, చెత్త, గుడ్డి పత్తి లేని నాణ్యమైన పత్తిని విక్రయానికి తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని జేడీఎం మల్లేశం అన్నారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలోని మార్కెట్ అధికారులకు గురువారం మార్కెట్‌లో పత్తి కొనుగోళ్ల, సీసీఐ నూతన సాఫ్ట్‌వేర్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు బ్యాంక్‌కు ఆధార్ కార్డు అనుసంధానం చేసుకున్న ఖాతాను ఇవ్వాలని సూచించారు. పత్తి నాణ్యత శాతం 8 ఉన్నట్లయితే క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ. 7,020 మద్దతు ధర అందిస్తామని తెలిపారు. గ్రేడ్‌ల వారీగా పత్తి 8 శాతం నుంచి 12 శాతం వరకు తేమ ఉన్నట్లయితేనే కొనుగోలు చేస్తామని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గిపోవడంతో పత్తి ధర తగ్గుతుందని తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో డీడీఎం రాజు, డీఎంవోలు ప్రసాద్ రావు, సబిత, అలీం, సుచిత్ర, సంతోష్, కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, మార్కెట్ సూపర్ వైజర్ రాజేందర్ తదితరులు ఉన్నారు.



ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇస్తున్న అధికారులు